అభ్యర్థుల బీ ఫాంల సమర్పణ...

- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు
- మున్సిపల్ అభ్యర్థుల జాబితా విడుదల...

మెట్ పల్లి ఫిబ్రవరి 03 (వుదయం విలేఖరి) మెట్ పల్లి మున్సిపల్ సాధారణ ఎన్నికల సందర్భంగా మంగళవారం మెట్ పల్లి మున్సిపల్ బీజేపీ అభ్యర్థుల బీ ఫాం లను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు మెట్ పల్లి మున్సిపల్ ఎన్నికల ఇంచార్జీ అమ్దాపూర్ రాజేశ్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలేటి నరేందర్ రెడ్డి బీజేపీ మెట్ పల్లి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ తదితరులు నామినేషన్ స్వీకరణ కేంద్రంలో అందజేశారు అదే విధంగా బీజేపీ మెట్ పల్లి మున్సిపల్ అభ్యర్థుల జాబితాను విడుదల చేశారు.

జీవందాన్ గ్రూప్ జిల్లా కో ఆర్డినేటర్ గా బోదాసు నర్సయ్య

కోరుట్ల ఫిబ్రవరి 03 (వుదయం ప్రతినిధి) జీవందాన్ గ్రూప్ సేవా సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ గా బోదాసు నర్సయ్య ను రాష్ట్ర కో ఆర్డిటర్ రాజ్ పాల్ జీవందాన్ గ్రూప్ ఆదేశాల మేరకు నియమించారు మంగళవారం కోరుట్ల పట్టణంలో నర్సయ్య శాలువాతో సత్కరించి ఐడి కార్డును అందజేశారు కేంద్ర ప్రభుత్వం ఎన్ జీ ఓ సంస్థ ద్వారా జీవందాన్ గ్రూప్ సేవా సంస్థ ఉత్తర ప్రదేశ్ లోని సిఈఓ సునీల్ దత్ శర్మ 2019 సంవత్సరంలో స్థాపించారు ఈ సందర్భంగా రాష్ట్ర కో ఆర్డినేటర్ మాట్లాడుతూ ఈ సంస్థ వివిధ రాష్ట్రాల్లోని పెద్దలకు పిల్లలకు మద్య తరగతి వారికి చాలా రకాలుగా ఉపయోగపడుతుందన్నారు ఈ సంస్థలోని ముఖ్య ఉద్దేశం దానం చేయడం అని ఆయన పేర్కొన్నారు ముఖ్యంగా మహిళలకు ఇంటి నుండి వివిధ రకాల ప్రాజెక్టులో పని చేయించడం వారికి ప్రాజెక్ట్ కు తగిన పారితోషకం ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జీవందాన్ గ్రూప్ సేవా సంస్థ సభ్యులు నిజామాబాద్ నగర కో ఆర్డినేటర్ గాజన బోయిన గంగాధర్ భూక్యా నామ్దేవ్ నాయక్ మహమ్మద్ ఆయుభ్ ఖాన్, ఇందూరి నరేష్ దుంక అంజయ్య, హారిక బోదాసు సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి గుర్తింపు లేదు...

- పార్టీకి పని చేయని వారికి కాంగ్రెస్ టికెట్లు...

మెట్ పల్లి ఫిబ్రవరి 03 (వుదయం విలేఖరి) మెట్ పల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీలో పార్టీ కోసం కష్టపడ్డ వారికి గుర్తింపు లేదని పార్టీ కోసం పని చేయని వారికి టికెట్లు ఇవ్వడంతో నిరూపితం అయ్యిందని పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా ఆవేదన వ్యక్తం చేశారు మంగళవారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ కి గత ముప్పై సంవత్సరాలుగా సేవ చేస్తున్నానని పట్టణ మున్సిపల్ ఎన్నికల్లో 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తే పార్టీ కి ఎలాంటి సేవ చేయని వారికి టికెట్ ఇచ్చారన్నారు పార్టీ కార్యకర్తగా పార్టీ పట్టణ అధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీ ఉనికి కాపాడుతూ గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతిపక్ష హోదాలో ఉండి అప్పటి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నాలు రాస్తా రోకోలు దీక్షలు చేశానని ఎన్నో సార్లు అర్ధరాత్రి పూట అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ లో ఉంచారని పార్టీ కోసం కేసులు కూడా నమోదు అయ్యాయన్నారు పార్టీ కోసం కష్ట పడిన తనను కాదని పార్టీకి ఎలాంటి సంబంధం లేని వ్యక్తిని తీసుకువచ్చి తన స్థానంలో పార్టీ బీ ఫాం ఇవ్వడం అన్యాయం అన్నారు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ టికెట్ తీసుకున్న వ్యక్తి కాంగ్రెస్ పార్టీ లో ఉండి గతంలో పార్టీ అభ్యర్థుల పై రెబల్ గా పోటీ చేయడమే కాకుండా ఇతర పార్టీ వ్యక్తికి మద్దతు తెలిపాడని ఆరోపించారు పార్టీ తన కష్టాన్ని పార్టీకి చేసిన సేవను గుర్తించపోయిన తాను కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఎన్నికల నుండి తప్పుకుంటున్నానని మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా తెలిపారు.

నమ్మకానికి 'పరీక్ష'... వలస నేతకు 'పట్టం'?

- మూడో వార్డులో 'విధేయత'
- 'అవకాశవాదం' మధ్య రాజీలేని పోరు!

మంథని, ఫిబ్రవరి 3 (వుదయం ప్రతినిధి): మున్సిపల్ ఎన్నికల వేళ మంథని మూడో వార్డులో రాజకీయ వాతావరణం సెగలు పుట్టిస్తోంది. పార్టీ పట్ల అంకితభావానికి నిజంగా విలువ ఉందా? లేక అధికారం ఎటుంటే అటు దూకే వలస రాజకీయాలే నేటి అర్హతలా? అన్న ప్రశ్న ఇప్పుడు నియోజకవర్గమంతా 'హాట్ టాపిక్'గా మారింది. ముఖ్యంగా మూడో వార్డు రాజకీయ చదరంగంలో ఒకవైపు స్థానికుడైన, నిబద్ధతకు నిలువుటద్దంలా నిలిచిన సింగారపు కిష్టయ్య, మరోవైపు రాజకీయ స్థిరత్వం లేని శ్రీపతి బానయ్య నిలవడంతో ఓటరు నాడి ఆసక్తికరంగా మారింది. పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు, నాయకత్వం సంక్షోభంలో పడిన వేళ మంథనిలో పార్టీ జెండాను రెపరెపలాడించిన ధీశాలి కిష్టయ్య. పది సంవత్సరాలుగా పార్టీ వెన్నంటే ఉండి, నిత్యం ప్రజల మధ్యే ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం ఆయన శైలి. సౌమ్య స్వభావం, నిజాయితీ.. వెరసి నేడు ఆయనకు ఒక బలమైన సానుభూతి పవనాన్ని సృష్టించాయి. "నాయకుడు అంటే అధికారం అనుభవించేవాడు కాదు.. ప్రజల కోసం నిలబడేవాడు" అన్న మాటకు కిష్టయ్య నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తున్నారని స్థానికులు గర్వంగా చెబుతున్నారు. మూడో వార్డు మున్సిపల్ రిజర్వేషన్ ఈసారి 'జనరల్' గా వచ్చినప్పటికీ, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన స్థానికుడైన కిష్టయ్యకే అవకాశం దక్కుతుందని వార్డు ప్రజలు ఆశించారు. కానీ, పార్టీ అధిష్టానం స్థానికుడైన కిష్టయ్యను కాదని, వేరే వార్డు నుండి, నిలకడలేని రాజకీయ చరిత్ర కలిగిన శ్రీపతి బానయ్యను ఇక్కడకు తీసుకువచ్చి పోటీ చేయించడంపై సర్వత్రా విస్మయం వ్యక్తమవుతోంది. అధికారం ఎక్కడ ఉంటే అక్కడ కండువా మార్చే చరిత్ర ఉన్న శ్రీపతి బానయ్యకు ప్రాధాన్యత దక్కడంపై స్థానిక కేడర్ రగిలిపోతోంది. "నిన్న ఒక పార్టీ, నేడు మరో పార్టీ.. ఇక్కడ అసలు సంబంధం లేని వ్యక్తిని వార్డుపై రుద్దుతారా?" అని కార్యకర్తలు బాహాటంగానే ప్రశ్నిస్తున్నారు. అవకాశవాదానికి పట్టం కట్టడం ద్వారా పార్టీ సిద్ధాంతాలను కాలరాస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దశాబ్ద కాలంగా కష్టకాలంలో జెండా మోసిన కిష్టయ్యకు మొండిచేయి చూపి.. పదవుల కోసం గోడలు దూకే వలస నేతలకు ఎర్రటి కార్పెట్ వేస్తారా?" అంటూ కార్యకర్తలు వ్యక్తం చేస్తున్న ఆవేదన ఇప్పుడు నియోజకవర్గంలో చర్చనీయాంశమైంది. ఈ ధోరణి వల్ల భవిష్యత్తులో నిస్వార్థంగా పనిచేసే కార్యకర్తలు వెనకడుగు వేస్తారని, పార్టీ కేవలం రాజకీయ వ్యాపారవేత్తల అడ్డాగా మారుతుందన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి. రాజకీయ లెక్కలు ఎలా ఉన్నా, మూడో వార్డు పరిధిలోని అంబేద్కర్ నగర్, మసీదు వాడ, బ్రిడ్జి రోడ్డు, మర్రి వాడ ప్రాంతాల ఓటర్లు మాత్రం నైతికతకే ప్రాధాన్యం ఇస్తారని విశ్లేషకులు భావిస్తున్నారు. పదవులు తాత్కాలికమని, ప్రజల హృదయాల్లో సంపాదించుకున్న నమ్మకమే శాశ్వతమని కిష్టయ్య పట్ల కనిపిస్తున్న ప్రజాదరణ స్పష్టం చేస్తోంది. స్థానికుడిని కాదని, వలస నేతకు పట్టం కట్టిన నిర్ణయంపై మూడో వార్డు ఓటరు ఎలాంటి తీర్పు ఇస్తారో వేచి చూడాలి!

7వ వార్డు సమస్యలపై పోరాటమే నా లక్ష్యం: స్వతంత్ర అభ్యర్థి ఇనుముల విజేత

- 'ఏసీ' గుర్తుతో బరిలోకి దిగిన విద్యావంతురాలు
- అభివృద్ధి చేస్తా.. ఆదరించాలని విజ్ఞప్తి
- వార్డులో ముమ్మరంగా సాగుతున్న ప్రచారం

మంథని, ఫిబ్రవరి 03 (వుదయం ప్రతినిధి): మంథని పురపాలక సంఘం ఎన్నికల్లో 7వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా విద్యావంతురాలు ఇనుముల విజేత సత్యనారాయణ (B.Sc, B.ed) పోటీ చేస్తున్నారు. మంగళవారం ఆమె తన మద్దతుదారులతో కలిసి వార్డులోని పలు వీధుల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 7వ వార్డు ప్రజల అండదండలే తన బలమని, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే మొండితనం తన నైజమని పేర్కొన్నారు. వార్డు పరిధిలోని మహాలక్ష్మి దేవాలయ ప్రాంతం, రావుల చెరువు కట్ట, విశ్వ బ్రాహ్మణ వీధి, భగత్ నగర్, దొంతుల వాడ, ఉస్మాన్ పుర, దిల్ కుష్ నగర్, నాయి బ్రాహ్మణ వాడ మరియు రజక వీధి ప్రజల కష్టసుఖాల్లో తాను ఎల్లవేళలా తోడుంటానని హామీ ఇచ్చారు. విద్యార్థి దశ నుండే పట్టుదలతో పనిచేసే గుణం ఉన్న తనకు, మున్సిపల్ కౌన్సిలర్‌గా అవకాశం ఇస్తే వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని వివరించారు. చదువుకున్న అభ్యర్థిగా వార్డు అభివృద్ధిపై తనకు స్పష్టమైన అవగాహన ఉందని, ఎలాంటి ఒడిదుడుకులు ఎదురైనా ధైర్యంగా నిలబడి ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని విజేత స్పష్టం చేశారు. స్వతంత్ర అభ్యర్థిగా తనకు కేటాయించిన 'ఏసీ' (Air Conditioner) గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. విద్యావంతురాలైన విజేతకు వార్డు ప్రజల నుండి సానుకూల స్పందన లభిస్తోంది.

అస్తమించిన మంథని రాజకీయ ధృవతార: మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రామ్‌రెడ్డి కన్నుమూత

- గుండెపోటుతో హైదరాబాద్‌లో తుదిశ్వాస
- ఖమ్మంపల్లి సర్పంచ్ నుండి ఎమ్మెల్యే వరకు ఎదిగిన వైనం
- రైతు బాంధవుడి మృతితో శోకసంద్రంలో మంథని నియోజకవర్గం

మంథని, ఫిబ్రవరి 03 (వుదయం ప్రతినిధి): మంథని నియోజకవర్గ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసి, 'రైతు బాంధవుడు'గా ప్రజల నీరాజనాలు అందుకున్న మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రామ్‌రెడ్డి (79) ఇకలేరు. మంగళవారం హైదరాబాద్‌లోని తన స్వగృహంలో ఆయన గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి వార్త తెలియగానే మంథని ప్రాంతమంతా విషాదంలో మునిగిపోయింది. 1947 మార్చి 18న ముత్తారం మండలం ఖమ్మంపల్లిలో జన్మించిన రామ్‌రెడ్డి, అదే గ్రామానికి సర్పంచ్‌గా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు.

పదవులు: ఖమ్మంపల్లి సర్పంచ్‌గా, ముత్తారం ఎంపీపీగా విశిష్ట సేవలు అందించారు. ఎమ్మెల్యేగా విజయం: 1994లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఘనవిజయం సాధించారు. ఐదేళ్ల పాటు ఎమ్మెల్యేగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేశారు. పార్టీ ప్రయాణం: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ (అప్పటి టీఆర్ఎస్)లో చేరిన ఆయన, 2021 ఏప్రిల్ 3న బీజేపీలో చేరి చురుగ్గా వ్యవహరించారు. రామ్‌రెడ్డికి ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ప్రస్తుతం బీజేపీ మంథని నియోజకవర్గ ఇంచార్జిగా కొనసాగుతున్నారు. చిన్న కుమారుడు అనిల్ రెడ్డి అమెరికాలో నివసిస్తున్నారు. అనారోగ్యంతో ఉన్న తండ్రిని చూసి సోమవారం రాత్రి అమెరికాకు బయలుదేరిన అనిల్ రెడ్డి, తండ్రి మరణవార్త విన్న వెంటనే తిరిగి పయనమయ్యారు.

రామ్‌రెడ్డి భౌతికకాయాన్ని బుధవారం మంథనికి తీసుకురానున్నారు. అమెరికా నుండి చిన్న కుమారుడు రాగానే, గురువారం ఉదయం మంథనిలోని గోదావరి తీరాన అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

బీఫాం లు పొందిన కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా...

కోరుట్ల ఫిబ్రవరి 03 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ 1వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సంఘ మాలతి 2వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా హుమీరా కౌసర్ 3వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మోర్తాడ్ లక్ష్మీనారాయణ 4వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తెడ్డు శ్రీజ 5వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సదుల పుష్ప 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మేడిపల్లి శిరీష 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పుడిమి సాయికుమార్ 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తోట గంగాధర్ 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎడ్ల జలజ 10వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా దాసరి సునీత 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా దాసరి రాజశేఖర్ 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గడ్డమీది పవన్ 13వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తిరుమల వసంత 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రేంజర్ల కళ్యాణి 15వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆడేపు కమల 16 అవార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బలిజ రాజారెడ్డి 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సోగ్రాభి 18 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అబ్దుల్ రహీం 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎంఏ నయీమ్ 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చిట్యాల లక్ష్మీనారాయణ 21వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మహమ్మద్ షహనా బేగం 22వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తెహసిన్ ఇమ్రాన్ 23వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పుప్పాల ఉమాదేవి 24 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా శీలం జయలక్ష్మి 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మచ్చ కవిత 26వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అన్నం లావణ్య 27వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పండిత్ రాజేశ్వర్ 28వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గుంటుక ప్రసాద్ 29వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా యాటం పద్మ 30వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మహమ్మద్ షాహిద్ ఉల్ అహ్మద్ 31 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చేన్న శ్రీనివాస్ 32వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జిందం లక్ష్మీనారాయణ 33వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఉషాకొల్ల వనమాల లకు కాంగ్రెస్ పార్టీ బీఫాంలు అందజేసినట్లు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ తెలిపారు ఇందులో భాగంగా 1 2 8 9 10 11 12 13 14 15 17 18 21 22 23 24 25 26 27 28 29 30 31 32 33 వార్డులలో బీసీలకు 3 4 5 16 20 వార్డులలో ఎస్సీలకు 7వ వార్డులో ఎస్టీకి అవకాశం కల్పించగా 6 వార్డులో ఓసీ లకు అవకాశం కల్పించగా ముఖ్యంగా కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు లు కోరుట్ల పట్టణంలో అధిక శాతంలో ఉన్న బీసీలను పరిగణలోకి తీసుకొని బీసీలకు అధిక ప్రాధాన్యత కల్పించినట్లు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ తెలిపారు.

జిల్లా స్థాయిలో 'అక్షర' విజయకేతనం: రాష్ట్ర స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్‌కు ఎంపిక

- ఆరెంద ఉన్నత పాఠశాల విద్యార్థిని ప్రతిభ
- ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి పోటీలు
- హర్షం వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయ బృందం

మంథని, ఫిబ్రవరి 03 (వుదయం ప్రతినిధి): పెద్దపల్లి జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్‌లో మంథని మండలం ఆరెంద ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని దూడపాక అక్షర అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. సోమవారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన ఈ పోటీల్లో అక్షర తన మేధస్సుతో అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించిన అక్షర, ఈ నెల 7వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్‌కు ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈదులపల్లి నరసింహ రావు విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ అక్షర సత్తా చాటేలా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు సోషల్ టీచర్ బెజ్జల శ్రీలత తెలిపారు. పాఠశాల పేరును జిల్లా స్థాయిలో మారుమోగించిన అక్షరను ఉపాధ్యాయులు సువార్త, మమత, గియాశుద్దిన్, పద్మజ, శ్రీవాణి, సహేందర్, అమన్ అభినందించారు. అక్షర రాష్ట్ర స్థాయిలో కూడా విజయం సాధించి పాఠశాలకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

మంథని అభివృద్ధికి బీఆర్ఎస్ గెలుపే పునాది: మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

- మున్సిపల్ పీఠంపై గులాబీ జెండా ఎగరడం ఖాయం
- శిలాఫలకాలకే పరిమితమైన మంత్రి అభివృద్ధి
- నేడు గాంధీ చౌక్ సభకు తరలిరావాలని పిలుపు

మంథని, ఫిబ్రవరి 03 (వుదయం ప్రతినిధి): మంథని పురపాలక సంఘం అభివృద్ధి చెందాలంటే మున్సిపల్ పీఠంపై బీఆర్ఎస్ జెండా ఎగరాలని, అభ్యర్థుల గెలుపే పట్టణ ప్రగతికి పునాది కావాలని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. మంగళవారం తన నివాసమైన 'రాజగృహ'లో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన 13 వార్డుల అభ్యర్థులు, ఇంచార్జులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, గడిచిన రెండేళ్లలో రాష్ట్రాన్ని అదోగతి పాలు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా దగా చేశారని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే మంత్రిగా ఉన్నప్పటికీ మంథని మున్సిపాలిటీ అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని మధూకర్ ఆరోపించారు. రెండేళ్ల కాలంగా పట్టణంలో కొత్త పనులేవీ జరగలేదని, మంత్రి కేవలం శిలాఫలకాల ఆవిష్కరణలకే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. గతంలో తాము అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధిని గుర్తు చేస్తూ, మళ్ళీ బీఆర్ఎస్ గెలిస్తేనే మంథని రూపురేఖలు మారుతాయని ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. బుధవారం మంథనిలోని గాంధీ చౌక్ లో నిర్వహించనున్న ఎన్నికల ప్రచార సభను భారీ ఎత్తున విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, 13 వార్డుల అభ్యర్థులు, వార్డు ఇంచార్జులు మరియు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

బీ ఫాం ల అందజేత...

- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

కోరుట్ల ఫిబ్రవరి 03 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో మెట్ పల్లి లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులకు బీ ఫారాలు అందజేసిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలిపిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అన్నారు కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం రైతు పేద యువత మహిళల సంక్షేమం కోసం ఎన్నో చారిత్రక నిర్ణయాలు తీసుకుని అమలు చేసిందని తెలిపారు.

మెట్ పల్లి కోరుట్ల పట్టణ మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థుల్లో 75 శాతం మంది యువతకే అవకాశం కల్పించామని తెలిపారు యువతలో ఉన్న ఉత్సాహం నూతన ఆలోచనలు అభివృద్ధిపై ఉన్న దృఢ సంకల్పంతో కోరుట్ల మెట్ పల్లి పట్టణలను మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలనే లక్ష్యంతో యువతకు పెద్దపీట వేసినట్టు తెలిపారు.

యువత రాజకీయాల్లోకి రావడం ద్వారా స్థానిక సమస్యలపై చురుకైన స్పందన ఉంటుందని పారదర్శక పాలనతో పాటు వేగవంతమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ యువతకు అండగా నిలుస్తుందని వారికి నాయకత్వ అవకాశాలు కల్పించడమే పార్టీ విధానమని స్పష్టం చేశారు.

గతంలో బీఆర్ఎస్ పాలనలో కోరుట్ల మెట్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలు గుర్తు చేసుకోవాలని కోరారు రోడ్లు డ్రైనేజీ తాగునీరు పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధిలో బీఆర్ఎస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని తెలిపారు రానున్న రోజుల్లో కోరుట్ల మెట్ పల్లి పట్టణాన్ని శుభ్రంగా సుందరంగా అభివృద్ధి చెందిన పట్టణంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు మరోసారి అవకాశం ఇస్తే కోరుట్ల మెట్పల్లి మున్సిపాలిటీలను ఆదర్శంగా నిలిచేలా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభ్యర్థులు పాల్గొన్నారు.

ఆడపిల్లల చదువే అసమానతలకు అడ్డుకట్ట

చెన్నరావుపేట ఫిబ్రవరి. 3. (వుదయం న్యూస్ ప్రతినిధి):

జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిని బి రాజమణి అధ్యక్షతన అడిషనల్ కలెక్టర్ సంధ్యా రాణి ముఖ్య అతిథిగా ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం వేడుకలు వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని కేజీబీవీ పాఠశాలలో నిర్వహించడం జరిగింది జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి ముందుగా అందరికీ జాతీయ బాలిక దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు ఆడపిల్లలు ప్రతి రంగాల్లో ముందుండాలని ఆడపిల్లల కోసం ప్రభుత్వం ఎన్నో రకాల కార్యక్రమాలు నిర్వహిస్తుంది అని తెలియజేస్తూ ముందుగా ఆడ పిల్లలలో భయం ఎక్కువగా ఉంటుంది దానివల్ల కొంతమంది వెనుకడుగు వేస్తూ ఉంటారు అలా కాకుండా ధైర్యంగా ఆడ పిల్లలు అనుకునే లక్ష్యాల్ని నెరవేర్చుకోవాలని తెలిపారు జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిని రాజమణి మాట్లాడుతూ చదువు బాలికలకు ఎంతో ముఖ్యమని చదువుతూనే ఏదైనా సాధించవచ్చు అని తెలియజేస్తూ ప్రభుత్వం బాలికల సాధికారత కోసం ఎన్నో రకాల కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ముఖ్యంగా బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని ఆడపిల్లల రక్షణ మరియు విద్య కోసం విజయవంతంగా అమలు చేయడం జరుగుతుంది అని తెలిపారు వెటర్నరీ ఆఫీసర్ బాలకృష్ణ మాట్లాడుతూ విద్య అంటే సరస్వతి దేవి, ఆరోగ్యం అంటే పార్వతీదేవి ఇవి రెండూ ఉంటేనే జీవితంలో ముందుకు ఎదుగుతారని తెలియజేస్తూ ప్రభుత్వం ఆడపిల్లల కోసం ఎన్నో రకాల పథకాలు ప్రవేశపెట్టింది కేజీబీవీ పాఠశాలలలో మంచి భోజనంతోపాటు మంచి విద్య అందించడం జరుగుతుంది అని తెలియజేశారు డిస్టిక్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ సాంబశివరావు గారు మాట్లాడుతూ మన వరంగల్ జిల్లాలో 1000 మంది బాలురకు 945 మంది మాత్రమే బాలికలు ఉన్నారు లింగ నిష్పత్తి ఇంకా తక్కువగానే ఉంది అని తెలియజేస్తూ ప్రభుత్వం బాలికల ఆరోగ్యం కోసం ఆర్ కె ఎస్ కె. అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది అని తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ ఫిజికల్ యాక్టివిటీస్ కూడా చేయాలని అలా చేయడం ద్వారానే ఆరోగ్యంగా ఉంటారని తెలియజేయడం జరిగింది

డిస్టిక్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ రంగయ్య నాయుడు మాట్లాడుతూ ప్రతి బాలికలు వారి సమస్యలను అధిగమించేలా మన జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు ఈ రోజుల్లో సోషల్ మీడియా ప్రభావం వల్ల చాలామంది మోసాలకి గురవుతున్నారు సోషల్ మీడియాని మంచికి కాకుండా చెడుకు ఉపయోగించడం జరుగుతుంది ఇలా చేయకుండా ప్రతి విద్యార్థిని బాగా చదువుకొని భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండాలని తెలియజేశారు

చెన్నారావుపేట ఎంపీడీవో మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో అత్యధికంగా మహిళా అధికారులే ఉన్నారు వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్క విద్యార్థిని క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని తెలియజేయడం జరిగింది డిపిఓ కల్పన మాట్లాడుతూ అందరికీ జాతీయ బాలిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి ఒక్క విద్యార్థిని చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుండాలని తెలియజేశారు ఆర్డిఓ వరంగల్ మాట్లాడుతూ ప్రతి అమ్మాయి భయాన్ని అధికమించి వాళ్లు కోరుకున్న రంగాల్లో రాణించాలని తెలియజేశారు జడ్పీ సీఈవో వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ చదువు మనకి జ్ఞానాన్ని ఇస్తుంది జ్ఞానంతో మనం అనుకున్నది సాధించవచ్చు అని తెలియజేసి బాలికలు ఒక ప్రణాళికతో ముందుకు వెళ్లడం వల్ల అనుకున్నది సాధించుతారు అని తెలియజేశారు బాలికల మరియు మహిళల రక్షణ కోసం ఉన్న టోల్ ఫ్రీ నెంబర్స్ పోస్టర్స్ రిలీజ్ చేయడం జరిగింది బేటి బచావో బేటి పడావో ప్రతిజ్ఞ చేయించడం తో పాటుగా చదువులో ముందున్న విద్యార్థినీలకు, క్రీడలలో ముందున్న విద్యార్థినీలకు బహుమానాలు ఇవ్వడం జరిగింది, ఆడపిల్లలు ఉన్న తల్లులకు సన్మానం చేసి ఆ అమ్మాయిల పేరు మీదగా మొక్కలు నాటించడం జరిగిందిఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది, సి డి పి ఓ మధురిమ సూపర్వైజర్లు, చెన్నారావుపేట యం ఆర్ ఓ. కస్తూరిబా గాంధీ పాఠశాల సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొనడం జరిగింది.

2 బీహెచ్‌కే గృహ లబ్ధిదారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలి

- **జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

జయశంకర్ భూపాలపల్లి, ఫిబ్రవరి 03(వుదయం జిల్లా ప్రతినిధి):

జిల్లాలోని 2 బీహెచ్‌కే గృహ సముదాయాల్లో లబ్ధిదారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ చాంబర్‌లో గృహ నిర్మాణ, పంచాయతీ రాజ్ (పీఆర్), రోడ్లు భవనాలు, గిరిజన ఇంజినీరింగ్, మిషన్ భగీరథ, విద్యుత్తు శాఖల అధికారులతో మౌలిక సదుపాయాలు కల్పనపై సమీక్ష సమావేశంనిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2 బీహెచ్‌కే కాలనీల్లో అంతర్గత రహదారులు, త్రాగునీటి సరఫరా, డ్రైనేజీ, విద్యుత్ సదుపాయాలు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల కల్పనలో జాప్యం జరగకుండా సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రతి శాఖ తమ పరిధిలోని పనులను నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేయాలని ఆదేశించారు.అలాగే పెండింగ్‌లో ఉన్న పనులపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి తదుపరి సమావేశంలో సమర్పించాలని, సమస్యలు ఉన్న చోట తక్షణ పరిష్కార చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, పి ఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఈ ఈ రమేష్, మిషన్ భగీరథ ఈ ఈ శ్వేత, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

సీఎం సభ నిర్వహణకు

పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- **జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

జయశంకర్ భూపాలపల్లి ఫిబ్రవరి 03(వుదయం జిల్లా ప్రతినిధి):

8వ తేదీన చెల్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో(రామప్ప కాలనీ ఎదురుగా) సీఎం సభ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.మంగళవారం ఎస్పి సంకీర్త్ తో కలిసి 8వ తేదీన చెల్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రామప్ప కాలనీ ఎదురుగా ఉన్న స్థలంలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సంకీర్త్ కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా సభా స్థలం, వీఐపీ గ్యాలరీ, ప్రజల కోసం ఏర్పాటు చేయనున్న గ్యాలరీ, పార్కింగ్, రహదారి సౌకర్యాలు, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు, అగ్నిమాపక ఏర్పాట్లు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా, సజావుగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.జిల్లా ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ, భద్రతా పరంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని, ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు ఏర్పాటు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఆర్డిఓ హరికృష్ణ, ఆర్ అండ్ బి ఈఈ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

టిఆర్పి అభ్యర్థులకు బీ_ఫారాలు అందజేత

- **టిఆర్పి అభ్యర్థులను గెలిపించండి.**
- **టిఆర్పి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్**

భూపాలపల్లి ఫిబ్రవరి 3 (వుదయం ప్రతినిధి)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని ఐదు వార్డులకు గాను తెలంగాణ రాజ్యాధికార పార్టీ టీఆర్పీ అభ్యర్థులకు బీఫారాలు అందజేయడం జరిగింది. తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న ఆదేశాలు, రాష్ట్ర కమిటీ మార్గదర్శకాల మేరకు టీఆర్పీ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఐదుగురు అభ్యర్థులకు అధికారికంగా బీఫారాలు అందజేసి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

అభ్యర్థులు

1) భూపాలపల్లి మున్సిపాలిటీ 10 వ వార్డ్ అభ్యర్థి
అవధూత కవిత

2) భూపాలపల్లి మున్సిపాలిటీ 18 వ వార్డు అభ్యర్థిగా
గాజ వేణుగోపాల్

3) భూపాలపల్లి మునిసిపాలిటీ 22 వ వార్డు అభ్యర్థిగా
కౌటం సౌమ్య

4) భూపాలపల్లి మున్సిపాలిటీ 28 వ వార్డ్ అభ్యర్థిగా
ఇనుగాల ప్రణయ్ రాజ్

5) భూపాలపల్లి మున్సిపాలిటీ 29 వ వార్డు అభ్యర్థిగా
మామిడి శ్రీకాంత్

ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ, తెలంగాణలో బహుజనుల ఆశలు, ఆకాంక్షలకు ప్రతినిధిగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ నిలబడుతోందని తెలిపారు. గతంలో ఎన్నికలు వచ్చినప్పుడు ఇతర పార్టీల కార్యాలయాల ముందు బ్రతిమిలాడే పరిస్థితి ఉండేదని, నేడు మన పార్టీ నుంచే మన బహుజన అభ్యర్థులకు బీఫారాలు ఇవ్వడం గర్వకారణమని అన్నారు.బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందిన టీఆర్పీ పార్టీ అభ్యర్థులను ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. భూపాలపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి కోసం టీఆర్పీ పార్టీ అభ్యర్థులు ప్రజల పక్షాన నిలబడి నిజాయితీగా పనిచేస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు ఎస్ పి కే సాగర్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇనుగాల ప్రణయ్ రాజ్ జిల్లా నాయకులు సంతోష్ శ్రీకాంత్ సిద్దు జస్వంత్ కోటేష్ నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో పండ్ల, పూల మొక్కలను పెంచే నర్సరీలు ఏర్పాటు

- **నూతన నర్సరీలను ప్రారంభించిన ఇరు గ్రామాల సర్పంచులు.**

ఖానాపురం, ఫిబ్రవరి 3 (వుదయం ప్రతినిధి):

మండలంలోని ధర్మారావుపేట, బాలుతండ గ్రామాల్లోని నూతనంగా పండ్ల, పూల మొక్కలను పెంచే నర్సరీల ఏర్పాటుకు ఇరు గ్రామాల సర్పంచులు ఆయన నర్సరీ ప్లేసుల వద్ద మద్రాజు వెంకన్న, బానోత్ సునీత కొబ్బరికాయ కొట్టి పూల, పండ్ల మొక్కలను పెంచే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎన్ అనిత, ఉప సర్పంచ్ కదిరే ఎల్లగౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ ఎస్ కుమారస్వామి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జీవన శైలితో క్యాన్సర్ కేసులు

- **డీఎంహెచ్‌ఓ డాక్టర్ అప్పయ్య**

హనుమకొండ, ఫిబ్రవరి 03 (వుదయం ప్రతినిధి) :

హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. రామలింగం గారి సూచలను అనుసరించి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ సమన్వయంతో వడ్డేపల్లి లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో "అంతర్జాతీయ కాన్సర్ దినోత్సవం" పై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య మాట్లాడుతూ మారుతున్న జీవన శైలి కారణంగా క్యాన్సర్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని, ఎన్ సి డి కార్యక్రమంలో భాగంగా 30 సంవత్సరాల పైబడిన వారిని స్క్రీనింగ్ చేసి లక్షణాలున్న వారిని వ్యాధి నిర్ధారణ కోసం రిఫరల్ సెంటర్ కి పంపించడం జరుగుతుందని, జిల్లాలో 692 క్యాన్సర్ కేసులను గుర్తించడం జరిగిందని, ప్రభుత్వం కూడా క్యాన్సర్ డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షలతో పాటు ప్రజలకు వివిధ రకాల క్యాన్సర్ల పై అవగాహన కూడా కలిగించడం జరుగుతుందన్నారు. త్వరలో ప్రభుత్వం పాఠశాల విద్యార్థుల కోసం హెచ్పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సెల్, ఏం.కవిత పాల్గొని మాట్లాడుతూ మొగవారి లో కంటే ఆడవారి లోనే కాన్సర్ బాధితులు ఎక్కువఉన్నారని వారికీ ఆశ వర్కర్ల ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి వాళ్ళు తీసుకునే ఆహారం గురించి తెలియజేయాలి. ప్రతి మహిళ ప్రైమరీ హెల్త్ సెంటర్లో కానీ అందుబాటులో ఉన్న ఏ వైద్యశాలలోనైనా తప్పనిసరిగా 6 నెలలకు ఒక్కసారి కాన్సర్ పరీక్షలు చేయించు కోవాలి. ప్రతి 14 నుండి 18 కలిగిన బాలికలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కాన్సర్ వాక్సిన్ ను ప్రతి ప్రభుత్వ వైద్య శాలలో అందుబాటులోకి తీసుకు వచ్చారు దానిని తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సెల్, కె. రవి మాట్లాడుతూ ప్రతి వ్యాధికి కారణం మనం తీసుకునే ఆహారం కారణం అవుతుంది. ప్రతి మనిషి జంక్ ఫుడ్ కి దూరంగా ఉంది మంచి ఆహారం తీసుకుంటేనే ఈ వ్యాదులనుంచి కాపాడుకోగలుగుతారు అని అంకాజీ స్పెషలిస్ట్స్ అన్ని వైద్యశాలలో అందుబాటులో ఉన్నారు కాబట్టి వారియొగ్గి సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారుఈ కార్యక్రమంలో, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సెల్స్ , ఏ కిరణ్ సింగ్, కే రవి, Dr జి. శ్రీనివాస్ రావు, ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీనివాస్, Dr పి మాలిక, మెడికల్ ఆఫీసర్, డి.ఈ.ఏం.ఓ, వి. అశోక్ రెడ్డి, ఆశ వర్కర్లు మరియు ఏ. యెన్. ఎం. ఎస్ పాల్గొన్నారు.

వాసవి క్లబ్ సేవా కార్యక్రమం

- **వృద్ధులకు రూ.300 చొప్పున సహాయం**

సిద్ధిపేట,ఫిబ్రవరి 03(వుదయం):

సిద్ధిపేట వాసవి క్లబ్ వారి ఆధ్వర్యంలో శీల శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా వైశ్యభవన్‌లో నిర్వహిస్తున్న నెలవారీ పెన్షన్ పథకంలో భాగంగా 10 మంది వృద్ధులకు ఒక్కొక్కరికి రూ.300 చొప్పున నగదు సహాయం అందజేశారు.ఈ సందర్భంగా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గంప కృష్ణమూర్తి మాట్లాడుతూ, ప్రతినెల అందిస్తున్న రూ.300 ఆర్థిక సహాయం వృద్ధుల అవసరాలకు ఎంతో కొంత ఆసరాగా నిలుస్తోందని, వారు వ్యక్తం చేస్తున్న ఆనందం తమకు మరింత సంతృప్తిని కలిగిస్తోందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు పూర్వ మురంశెట్టి కుమార్, అధ్యక్షుడు కూర శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నాగమల్ల కిషన్, గ్రీటింగ్స్ చైర్మన్ మర్యాల వీరేశం, మురంశెట్టి సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.చివరగా కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

బిఎల్ఓ లు తమ విధులను జాగ్రత్తగా నిర్వహించాలి

- **జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బిఎస్ లత**

జగిత్యాల, ఫిబ్రవరి 03 (వుదయం ప్రతినిధి) :



జగిత్యాల పట్టణంలోని ఎస్ వి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో బిఎల్ఓ లు తమ విధులను జాగ్రత్తగా నిర్వహించాలనిఅదనపు కలెక్టర్ (రెవిన్యూ) బిఎస్ లత పేర్కొన్నారు ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో బిఎల్ఓల పాత్ర కీలకమని చెప్పారు ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరి ఓటరు నమోదు చేయాలని వివరాలు సరి చూడాలన్నారు అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూడాలన్నారు అనర్హుల పేర్లను నిబంధనల మేరకు తొలగించాలని సూచించారు వయస్సు చిరునామా వంటి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు ఫోటోలు ఆధార పత్రాలను పరిశీలించాలని తెలిపారు ఫారమ్ 6, 7, 8లను సక్రమంగా స్వీకరించాలన్నారు స్వీకరించిన దరఖాస్తులను సకాలంలో ప్రాసెస్ చేయాలన్నారు డూప్లికేట్ నమోదులు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు ఓటర్లకు అవసరమైన అవగాహన కల్పించాలని సూచించారుఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలన్నారు మొబైల్ యాప్‌ల ద్వారా డేటా అప్‌లోడ్ చేయాలన్నారు పారదర్శకతతో విధులు నిర్వర్తించాలని సూచించారు అందరు సమన్వయంతో పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు పట్టణ గ్రామ వార్డు స్థాయిలో పర్యవేక్షణ పెంచాలన్నారు ప్రత్యేక డ్రైవ్‌లను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు విలువైనదని గుర్తు చేశారు ఎన్నికల స్వచ్ఛతకు అందరూ సహకరించాలని కోరారుబాధ్యతాయుతమైన పని విధానం అవసరమన్నారులక్ష్యాల సాధనకు కృషి చేయాలన్నారుఅధికారులు సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు క్షేత్ర స్థాయిలో సమస్యలను గుర్తించాలని చెప్పారునివేదికలను సమయానికి సమర్పించాలన్నారు ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్ జగిత్యాల అర్బన్ తహసీల్దార్ రాం మోహన్ జగిత్యాల రూరల్ తహసీల్దార్ వరందన్ బిఎల్ఓ లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

టికెట్టు ఆశించి భంగపడ్డ మహిళా నేత

- **రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన కాంగ్రెస్ నాయకురాలు నీలం లత**
- **స్థానిక కాంగ్రెస్ నాయకులపై ఆగ్రహం**

జిన్నారం జనవరి 03 (వుదయం ప్రతినిధి):

తెలంగాణలో పురపాలక ఎన్నికల వేల టికెట్ రాకపోవడంతో ఓ మహిళ నేత నిరాశకు గురైంది. ఏళ్ల తరబడి పార్టీ కోసం కష్టపడ్డామని, ఈసారి ఖచ్చితంగా అవకాశం వస్తుందని ఆశించిన ఒక మహిళా నేతకు కాంగ్రెస్ పార్టీ షాక్ ఇచ్చింది. కౌన్సిలర్ టికెట్ ఆశించి భంగపడ్డ ఆమె ఏకంగా రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేసిన తీరు ఇప్పుడు సోషల్ మీడియా వైరల్ గా మారింది.. జిన్నారం మున్సిపల్ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు నీలం లత గత కొంతకాలంగా ప్రత్యక్ష రాజకీయాలలో పాల్గొంటుంది. ఈలోగా మున్సిపల్ ఎన్నికలలో నామినేషన్ వేసింది. నామినేషన్ల ఉపసంహరణ చివరి రోజున చివరి నిమిషం వరకు తనకే టికెట్ వస్తుందని నమ్మకంతో ఉన్న ఆమెకు ఒక్కసారి టిక్కెట్టు రాకుండా స్థానిక కాంగ్రెస్ నాయకులు అడ్డుపడ్డారని రోడ్డుపై బైఠాయించి తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. మండల పార్టీ అధ్యక్షుడు వడ్డే కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి రాజకీయంతో తనకు కాకుండా మరొకరికి టికెట్ ఇచ్చారని ఆందోళన వ్యక్తం చేస్తూ మండల పరిషత్తు కార్యాలయం గేటు ముందు రోడ్డుపై బైఠాయించి గంటసేపు నిరసన వ్యక్తం చేసింది. నాయకులను దుర్భాషలాడుతూ ఆవేదన వ్యక్తం చేసింది. నమ్ముకున్న పార్టీ వంచిందని ఆరోపించింది. ప్రజా పాలన అంటే ఇదేనా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. దీంతో మహిళా నేతకు జరిగిన అన్యాయంపై మున్సిపాలిటీలో చర్చనీయాంశంగా మారింది.

ఐటిడిఎ ముందు రెండవ రోజు రిలే నిరాహార దీక్ష

ఫిబ్రవరి :(3)వుదయం (భద్రాచలం):

భద్రాచలంలో లా కళాశాల మంజూరు చేయాలనే డిమాండ్‌తో భద్రాచలం ఐటీడీఏ ముందు చేపట్టిన రిలే దీక్షలు రెండవ రోజు కూడా కొన సాగుతున్నాయి ఈ దీక్షలు భద్రాచలం ఐటిడిఏ కార్యాలయం ఎదుట ఉన్న ధర్నా చౌక్‌లో నిర్వహించ బడుతున్నాయివిద్యార్థులు,న్యాయవాదులు యువజన సంఘాలు మరియు వివిధ ప్రజాసంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వాన్ని వెంటనే స్పందించి భద్రాచలానికి లా కళాశాల మంజూరు చేయాలని డిమాండ్ చేశారుఈ ప్రాంతం గిరిజన వెనుకబడిన ప్రాంతం కావడంతో న్యాయ విద్యకు అవకాశం కల్పించడం ఎంతో అవసరమని లా కళాశాల ఏర్పాటుతో స్థానిక విద్యార్థులకు ఎంతో ఉపయోగం చేకూరుతుందని వక్తలు పేర్కొన్నారు డిమాండ్ నెరవేరే వరకు పోరాటం కొనసాగుతుందని స్థానిక గిరిజన ఎమ్మెల్యే కూడా ఆదివాసులను దృష్టిలో పెట్టుకొని ఈ యొక్క సమస్యను అసెంబ్లీ అసెంబ్లీలో ప్రస్తావించాలని కోరారు మాల మహానాడు సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్ మద్దతు తెలిపారు ఈ కార్యక్రమంలో గోండు వాన సంక్షేమ పరిషత్ రాష్ట్రకన్వీనర్ సొందే వీరయ్య చర్ల వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్,పాయం సన్యాసి, సున్నం సుబ్బయ్య కారం సుధ,కారం లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు

మందుబాబుల మత్తు కు కోర్టు భారీ జరిమానా

- **ఎనిమిది మందికి రూ. 81,500 జరిమానా విధించిన సిద్ధిపేట మెజిస్ట్రేట్**

సిద్ధిపేట, ఫిబ్రవరి 03 (వుదయం ప్రతినిధి):

మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై సిద్ధిపేట ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝుళిపిస్తున్నారు. పట్టణం లోని పరిసర ప్రాంతాల్లో గత కొన్ని రోజులుగా ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాహన తనిఖీల్లో ఎనిమిది మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసులకు చిక్కారు. బ్రీత్ అనలైజర్ పరీక్షల్లో మోతాదుకు మించి మద్యం సేవించినట్లు తేలడంతో వారిపై కేసులు నమోదు చేశారు. ఈ నిందితులను మంగళవారం సిద్ధిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కాంతారావు గారి ముందు హాజరుపరచగా, విచారణ అనంతరం న్యాయమూర్తి వారికి 81,500/ రూపాయల భారీ జరిమానా విధించారు. వీరితో పాటు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన మరొకరికి 5,000/ రూపాయల జరిమానా పడింది. దీంతో కోర్టు ఒక్క రోజే మొత్తం 86,500/ రూపాయల జరిమానాను వసూలు చేసింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలను అరికట్టడమే లక్ష్యంగా ప్రతిరోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. "మద్యం సేవించి వాహనం నడపడం వల్ల మీ ప్రాణాలకే కాకుండా, రోడ్డుపై వెళ్లే అమాయక ప్రయాణికుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుంది. జరిమానాలు తప్పవు, కఠిన చర్యలు తప్పవు" అని ఆయన హెచ్చరించారు.మద్యం మత్తులో వాహనం నడపడం అంటే మృత్యువుకు ఆహ్వానం పలకడమే. మీ ఇంటి దగ్గర మీ కోసం వేచి చూసే మీ కుటుంబ సభ్యుల ముఖాలను ఒక్కసారి గుర్తు తెచ్చుకోండి. జరిమానాల భయం కంటే.. బాధ్యత గల పౌరులుగా నిబంధనలు పాటించి సురక్షిత ప్రయాణాన్ని సాగించండి.

పట్టణంలో పలు అభివృద్ధి పనులపై

కమిషనర్ అశ్రిత్ కుమార్ ఆకస్మిక తనిఖీలు

సిద్ధిపేట,ఫిబ్రవరి 03 (వుదయం ప్రతినిధి) :

పట్టణ కమిషనర్ అశ్రిత్ కుమార్ ఉదయాన్నే పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య నిర్వహణపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.మొదటగా పట్టణంలోని 4వ వార్డులోని అన్నమయ్య హిల్స్ ప్రాంతంలో పి సి సి.స్థాయిలో ఉన్న నూతన సీసీ రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. సీసీ రోడ్డు నిర్మాణ సమయంలో కాంక్రీటును కుదించడానికి, గాలి బుడగలను తొ

ముగిసిన ఎన్ ఎస్ ఎస్ క్యాంపు

కామారెడ్డి, వుదయం:

కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల రెండవ యూనిట్ శీతాకాల ప్రత్యేక శిబిరం మంగళవారంతో ముగిసిందని ప్రిన్సిపల్ డాక్టర్ కే.విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, ఏడు రోజుల పాటు లింగాయపల్లి లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పచ్చదనం పరిశుభ్రత, ప్లాస్టిక్ నిర్మూలన, అడవుల పెంపకం, అగ్ని ప్రమాదాల నివారణ, ఉచిత వైద్య శిబిరం, ఇలాంటి అనేక సామాజిక కార్యక్రమాలు ఎన్ఎస్ఎస్ ద్వారా చేపట్టామని తెలిపారు. సర్పంచ్ రాజయ్య మాట్లాడుతూ, వాలంటీర్లు చేపట్టిన సేవా కార్యక్రమాలు గ్రామానికి ఎంతో మేలు చేశాయన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే.కిష్టయ్య మాట్లాడుతూ, ఎన్ ఎస్ ఎస్ ద్వారా ఉత్తమ నడవడి ఏర్పడుతుందని అన్నారు.ఈ సందర్భంగా పోలీస్ కళాబృందం తిరుపతి మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లరాదని పాటల రూపంలో తెలిపారు. షి టీం ప్రతినిధి ప్రతినిధి సౌజన్య మాట్లాడుతూ, యువత చెడుమార్గం ద్వారా నడువరాదన్నారు. అకాడమిక్ కోఆర్డినేటర్ విశ్వ ప్రసాద్, ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ అంకం జయ ప్రకాష్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ జి.చంద్రశేఖర్ గౌడ్, హిందీ అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాసరావు, ఇతర అధ్యాపకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాలరావు, పోలీస్ కళాబృందం, వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజల మధ్య ఉన్నవారికి అన్యాయం

ఆర్మూర్, వుదయం:

వార్డులో నిత్యం పని చేసే అభ్యర్థులకు కాకుండా సర్వే పేరిట మోసగించి,అన్నరులకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చిందని పార్టీ అభ్యర్థులు విజయ్ అగర్వాల్, పూల నర్సయ్య, వనం శేఖర్, తలారి రాజలక్ష్మి ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండేళ్లుగా కాంగ్రెస్ పార్టీలో ప్రజల మధ్య ఉన్నవారికి అన్యాయం జరిగిందని చెప్పారు. స్థిర నివాసం లేనివారికి, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కాంగ్రెస్ ఇంచార్జి వినయ్ రెడ్డి టికెట్ అప్పగించారన్నారు. బీఫామ్ పార్టీలో ఉన్నవారికి కాకుండా కొత్తవారికి ఇచ్చారని తెలిపారు.

స్వతంత్ర అభ్యర్థులుగా తమ పోటీ చేస్తామని వార్డు ప్రజలు మాపై నమ్మకం ఉంచాలని కోరారు. వార్డు ప్రజల కొరకు అనునిత్యం పాటుపడే తమకు అండగా నిలవాలని చెప్పారు. పార్టీ కోసం పనిచేసిన వారికి వినయ్ రెడ్డి మొండి చేయి చూపెట్టారన్నారు. సర్వేలో తమ పేర్లు ఉంటే, బీఫాంలు అమ్ముకున్నారని వారు ప్రధానంగా ఆరోపించారు.

కుసుమ కుమారికి పీహెచ్.డీ.

సంగారెడ్డి జిల్లా, వుదయం

రుద్రారం హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, ఆర్గనైజేషనల్ డెవలప్ మెంట్ అండ్ హ్యూమన్ రిసోర్సెస్ (ఓడీ అండ్ హెచ్ఆర్) విభాగం పరిశోధక విద్యార్థిని పీహెచ్.పీ.ఎల్.ఎల్. కుసుమ కుమారి డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'విశాఖపట్నంలోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పరిశ్రమను ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, ఉద్యోగుల పని–జీవిత సమతుల్యత'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఓడీ అండ్ హెచ్ఆర్) విభాగం పూర్వ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. సుమన్ బాబు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.డాక్టర్ కుసుమ కుమారి అధ్యయనం, సంస్థాగత పరిస్థితులు, జనాభా అంశాలు, రిమోట్ వర్క్ వంటి అభివృద్ధి చెందుతున్న పని పద్ధతుల ద్వారా ప్రభావితమైన విస్తృతమైన నిర్మాణంగా పని–జీవిత సమతుల్యతను పరిశీలిస్తుందని తెలిపారు. పది కంపెనీలలోని 372 మంది ఐటీ నిపుణుల నుంచి సేకరించిన డేటా ఆధారంగా, ఉద్యోగ సంతృప్తి, ఉత్పాదకతపై పని–జీవిత సమతుల్యత ప్రభావాన్ని నిర్ధారించడానికి బలమైన గణాంక సాధానాలను ఉపయోగించినట్టు వివరించారు.ఈ పరిశోధన ఫలితాలు ఐటీ సంస్థలకు మానసిక శ్రేయస్సు, సుస్థిరమైన పని పద్ధతులు సంస్థాగత సామర్థ్యాన్ని ప్రోత్సహించే ఉద్యోగి–కేంద్రీకృత విధానాలను రూపొందించడంలో సహాయపడతాయని భావిస్తున్నామన్నారు.డాక్టర్ కుసుమ కుమారి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీపీవీ ఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

కాంగ్రెస్ గూటికి చేరిన బి ఆర్ఎస్ సీనియర్ నేత రాజు యాదవ్

కల్వకుర్తి, వుదయం

కల్వకుర్తి పట్టణానికి చెందిన బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాసుల రాజు యాదవ్ మంగళవారం కాంగ్రెస్ పార్టీ లో చేరారు ఈ మేరకు. కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి రాజు యాదవ్ కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్వకుర్తి మున్సిపల్ కాంగ్రెస్ కైవసం చేసుకోవడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ్ కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు విజయ్ కుమార్ రెడ్డి, భూపతి రెడ్డి, శానవాజ్ ఖాన్, రమాకాంత్ రెడ్డి నాని యాదవ్, తదితరులు ఉన్నారు

బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు బీ ఫారాలను అందజేసిన మండల ఇంచార్జీ వావిలాల రంగారెడ్డి

అలంపూర్, వుదయం

జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో మండల ఇంచార్జీ వావిలాల రంగారెడ్డి అయిజ మున్సిపాలిటీలో పోటీచేసే 20 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులకు బి ఆర్ ఎస్ పార్టీ బీఫారాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బి ఆర్ ఎస్ గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని, సమిష్టిగా కష్టపడి గెలుపొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేమారెడ్డి(అడ్వకేట్), పి మధుసూదన్ రెడ్డి (అడ్వకేట్),మాజీ కౌన్సిలర్ సీఎం సురేష్, మున్సిపల్ మాజీ చైర్మెన్ మాల నరసింహులు, 20 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలు మారే గుంట నక్కలను నమోదు

నారాయణపేట టౌన్, వుదయం

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రతంగ్

పూటకో పార్టీ మారే గుంట నక్కలను నమ్మొద్దని హామీలు ఎగ్గొట్టి మాట తప్పిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కే.రతంగ్ పాండురెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం నారాయణపేట మున్సిపా లిటీలోనీ 15 వ వార్డు బిజెపి అభ్యర్థి లక్ష్మీ శ్యామ్ సుందర్ తరపున ఆయన ఇంటింటి ప్రచారంని ర్వహించారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొందాలని కాంగ్రెస్ నాయకులు మితి మీరిన హామీలు ఇస్తున్నారని వారి మాయ మాటలు నమ్మొద్దని కోరారు. కాంగ్రెస్ అధికారంలో కి వచ్చి రెండున్నరేళ్లు కావచ్చిన మున్సిపాలిటీల అభివృద్ధికి నయా పైసా నిధులు కేటాయించలేదని విమర్శించారు. కానీ ఎన్నికలు రావడంతో మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు వందల కోట్ల నిధులతో పట్టణాల అభివృద్ధి చేస్తామని జూటా మాటలు మాట్లాడుతున్నారని అన్నారు.చిత్త శుద్ధి ఉంటే ఈ రెండున్నర ఏళ్లలో నారా యణపేట పట్టణంలో చెందిన ఒక్క అభివృద్ధి పని చూపించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు చేసిన ప్రగతి ఏమిటంటే పట్టణంలోని 65 వేల మందికి జిల్లా ఆస్పత్రిని 12 కిలో మీటర్ల దూరం తరలించి వైద్యం దూరం చేయడమేనని ద్వజ మెత్తారు. పట్టణంలో జరిగిన అభివృద్ధి కేవలం కేంద్రం నిధులతోనేనని అన్నారు. ప్రజలను పట్టించుకొని పూటకో పార్టీ మారే వ్యక్తులకు బుద్ధి చెప్పాలని కోరారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మరింత అభివృద్ధి కి ఆస్కారం ఉంటుందని బిజెపి అభ్యర్థి లక్ష్మీ నీ ఆదరించాలని గెలిపించాలని కోరారు.

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు బీ–ఫామ్ లు అందజేసిన ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ.సంపత్ కుమార్

అలంపూర్, వుదయం



జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం పరిధిలోని ఐజ మున్సిపాలిటీలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ పూర్తయింది. ఐజ మున్సిపాలిటీలోని 20 వార్డులకు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు పార్టీ బీ–ఫారాలను ఏఐసిసి కార్యదర్శి, మాజి ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ.సంపత్ కుమార్ అధికారికంగా అందజేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా నాయకులు అభ్యర్థులకు పార్టీ బీ–ఫారాలను అందజేసి, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ఐక్యంగా పనిచేయాలని సూచించారు. ప్రజా సమస్యలను గడప గడపకు తీసుకెళ్లి, కాంగ్రెస్ పార్టీ పాలనలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించాలని అభ్యర్థులకుదిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మెన్ బింగిదొడ్డి దొడ్డేప్ప, కాంగ్రెస్ అధికార ప్రతినిధి షేక్ షా వలి ఆచారి, ప్రహ్లాదెడ్డి, కౌన్సలర్ అభ్యర్థులు మేకల నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి 5000 ఆర్థిక సహాయం అందజేత

వెల్దండ, వుదయం

మండల కేంద్రానికి చెందిన సింగరాజు నారమ్మ ఆరోగ్యంతో మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న టిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు కానుగుల జోగయ్య నారమ్మ మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ నిరంజన్, నిరంజన్, శేఖర్, రాజు శేఖర్, నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు బి ఫాం అందజేసిన అభ్యర్థులు

నారాయణపేట టౌన్, వుదయం

నారాయణపేట మున్సిపాలిటీలోని 24 వార్డులలో ఆయా పార్టీల అభ్యర్థులు బి ఫామ్ లను మంగళవారం ఎన్నికల అధికారులకు అందజేశారు. నామినేషన్ల అనంతరం స్క్రూటీని తర్వాత కొందరు స్వాతంత్ర అభ్యర్థులు విత్ డ్రా చేసుకున్నారు. మిగిలిన అభ్యర్థులు ఆయా పార్టీల బీఫాం అధికారులకు అందజేశారు. ఇందులో భాగంగా 18 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రవి కుమార్ యాదవ్ అధికారులకు బి ఫాం అందజేశారు.ఈ కార్యక్రమంలో అవార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంటిమారి అశోక్, లిక్కి రఘుబాబు, కన్నయ్య, హరీష్, జలీల్ బేగ్, మహమూద్ లతో పాటు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో ప్రకృతి వ్యవసాయం, నానో యూరియా గురించి అవగాహన సదస్సు

అలంపూర్, వుదయం

జిల్లా వ్యవసాయ అధికారి ఎం వీరప్ప ఐజ రైతు వేదికలో సోమవారం రైతు నేస్తం కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొనడం జరిగింది. ముఖ్యంగా ఈ వీడియో కాన్ఫరెన్స్లో ప్రకృతి వ్యవసాయం గురించి, నానో యూరియా గురించి వ్యవసాయ శాఖ మంత్రివర్యులు పాల్గొని రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఐజాలో జిల్లా స్థాయిలో ప్రకృతి వ్యవసాయం గురించి కృషి సఖీలకు శిక్షణ కార్యక్రమం ప్రారంభోత్సవాన్ని కూడా జిల్లా వ్యవసాయ అధికారి చేయడం జరిగింది. అలాగే యూరియా బుకింగ్ యాప్ గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. అలాగే సింగిల్ విండో కార్యాలయము ను, ప్రైవేటు డీలర్ల దుకాణంలో యూరియా బుకింగ్ యాప్ ద్వారా అమ్మకాలు జరిగే విధానం గురించి పరిశీలించడం జరిగింది. జిల్లా వ్యవసాయ అధికారితో అలంపూర్ సహాయ వ్యవసాయ సంచాలకులు సక్రియ నాయక్, ప్రాజెక్టు డైరెక్టర్ ఆత్మ, డి పి డి జగ్గు నాయక్, గద్వాల సహాయ వ్యవసాయ సంచాలకులు సంగీతలక్ష్మి, వ్యవసాయ సాంకేతిక అధికారిని శ్రీలత, మండల వ్యవసాయ అధికారి కే జనార్దన్, ఐజ మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, అలంపూర్ ఏటీఎం శ్రీకాంత్ కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది.

మండల కేంద్రంలో సీఎం కప్ టోర్నమెంట్, ఎంపిక

గద్వాల, వుదయం

గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలో సీఎం కప్ టోర్నమెంట్ కంసెలక్షన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎంపీడీవో కృష్ణమోహన్, ఎమ్మార్వో నరేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాపరెడ్డి, సర్పంచ్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి 200 నుంచి 250 మంది క్రీడాకారులు ఈ టోర్నమెంట్ లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ విజయ్ మాట్లాడుతూ క్రీడాకారులు సీఎంకప్ టోర్నమెంటులో మంచి ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి, రాష్ట్ర స్థాయికి, జాతీయ స్థాయికి ఎదగాలని క్రీడాకారులకు సూచించారు. క్రమశిక్షణతో ఆటలను ప్రాక్టీస్ చేస్తే ఉన్నత స్థాయికి ఎదుగుతారని సూచించారు. సీఎం కప్ యొక్క ముఖ్య ఉద్దేశము గ్రామ స్థాయిలో ఉన్న క్రీడాకారులను వెలికి తీసి జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేయడమే ఈ క్రీడల యొక్క ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు వెంకట రాములు, ఉమాకాంత్, నగేష్, బాబు, వి.శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన, గ్రామీణ ప్రజలకు క్షయ వ్యాధిపై అవగాహన పెంచాలి..

నాగర్ కర్నూల్, వుదయం

ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలలో 100 శాతం ప్రగతి సాధించాలి..

జిల్లాలోని బిజినపల్లి మండల పరిధిలోని లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నాడు నిర్వహించిన ఆశ కార్యకర్తల దినోత్సవ సందర్భంగా ముఖ్యఅతిథిగా జిల్లా క్షయ వ్యాధి ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రఫిక్ పాల్గొని మాట్లాడారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని గిరిజన గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న గ్రామస్తులకు ప్రత్యేకంగా క్షయ వ్యాధిపై అవగాహన పెంచి వ్యాధిని ప్రారదోలాలని ఆశా కార్యకర్తలకు సూచించారు. అనుమానిత క్షయ వ్యాధిగ్రస్తులకు తప్పనిసరిగా తేమడ పరీక్ష, ఎక్సరేలు తీయించి వ్యాధి నిర్ధారణ అనంతరం వెంటనే మందులు అందజేయాలని ఆయన సూచించారు. లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ టి.ప్రసన్న మాట్లాడుతూ దీర్ఘకాలిక ఆసంక్రమిత వ్యాధులు, గర్భవతుల నమోదు, చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు వేయుటలో తప్పనిసరిగా 100% లక్ష్య సాధన చేయాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ తేజస్విని,ఆరోగ్య సిబ్బంది మెహనాజ్, సుంకోజు శ్రీనివాసులు, శశికళ, నాగేష్, బొజ్జమ్మ, సుమిత్ర, చంద్రశేఖర్, వరలక్ష్మి, జకియా, విజయలక్ష్మి, హెలెన్, జ్యోతి, అన్ని గ్రామాల ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పెరిగిన రెబల్స్ తాకిడి

మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రెబల్స్ తాకిడి పెరిగింది. 60 డివిజన్లకు సుమారు 350 మంది ఆశావహులు టికెట్ల కోసం పోటీపడ్డారు. టికెట్ రానివారు పార్టీ నాయకత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మండిపడుతున్నారు. పార్టీలో మొదటి నుంచి పనిచేసిన తమకు కాదని కొత్తవారికి బి ఫాంలు ఇచ్చారని పలువురు నేతలు మండిపడ్డారు. పార్టీ నేతలపై తిట్ల దండకం అందుకున్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే దళితులకు అన్యాయం జరిగిందని ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు సాయిబాబా ఆవేదన వ్యక్తం చేశారు. తాను మొదటి నుంచి పార్టీ కోసం పనిచేశానని.. గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి 8 కేసులు నమోదయ్యాయి. తనకు 35వ వార్డు నుంచి సీటు ఇవ్వకుండా మూడు నెలల క్రితం బిజెపి నుంచి వచ్చిన అతనికి సీటు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు తీసుకొని సీట్ల కేటాయింపు చేశారని ఆరోపించారు. మరికొన్ని వార్డుల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొన్నది. పార్టీ కోసం కష్టపడిన వారి కాకుండా.. డబ్బులకు, పైరవీకార్లకు సీట్లు ఇచ్చారంటూ బహిరంగంగానే విమర్శించారు. మొత్తంగా కార్పోరేషన్ లో పలు డివిజన్లలో కాంగ్రెస్ పార్టీకి రెబల్స్ గండం తప్పేలా లేదు. అయితే కొన్ని ప్రత్యేకమైన పరిస్థితుల్లో సీట్ల కేటాయింపుల్లో కొంత ఇబ్బందులు జరిగిన మాట వాస్తవమేనని.. అలాంటి వారికి పార్టీలో భవిష్యత్తులో సముచిత స్థానం కల్పిస్తామని డిసిసి అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ తెలిపారు.

ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు చేతుల మీదుగా మూడో వార్డ్ అభ్యర్థి మమతా పెంటేష్ కు బీఫామ్ అందజేత



జిన్నారం, వుదయం

గడ్డపోతారం మున్సిపాలిటీ మూడో వార్డు టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా మద్దూరి మమతా పెంటేష్ కు ఎన్నికల ఇంచార్జ్ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, మంగళవారం తన నివాసంలో బీఫామ్ అందజేశారు. పార్టీ శ్రేణులు అభ్యర్థుల విజయానికి సంపూర్ణంగా సహకరించాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో ఓటర్లకు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను వివరించి విజయానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బాల్రెడ్డి మాజీ ఎంపీపీ రవీందర్ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతదేహంపై పూలమాల వేసిన సర్పంచ్ రమేష్

ఖానాపురం, వుదయం:

మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యూత్ సభ్యుడు మడత శ్రీనివాస్ అమ్మమ్మ మామిండ్ల సత్తమ్మ (85) అనారోగ్యంతో మృతిచెందగా మృతదేహాన్ని సర్పంచ్ దాసరి రమేష్ సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ఇంచార్జ్ వడ్డే రాజశేఖర్, యూత్ నాయకులు వడ్డె వెంకటేష్, గంగాపురం అనిల్, ఉప్పు కిరణ్, మాసారపు శ్రీనివాస్, ఖలీల్, కోల రాజు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేత..

రాయపర్తి వుదయం: ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి..

బాధిత కుటుంబాలకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి, నిత్యవసర సరుకులు అందజేశారు. మంగళవారం రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన బోయిని బుచ్చయ్య,కాట్రపల్లి గ్రామంలో జంగిల్ ఉప్పలయ్య ఇటీవల మృతిచెందగా బాధ్యత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు లేత ఆకుల రంగారెడ్డి, గజావెల్లి ప్రసాద్, వార్డ్ నెంబర్ లు పరుపాటి రవీందర్ రెడ్డి, గాడిపెల్లి రాములు, తాటికాయల కేతమ్మ,సంధి దేవేందర్ రెడ్డి, గుండెల్లి వెంకటయ్య, గబ్బేట యాకయ్య, కోలా సంపత్, సంకినేని ఎల్లాస్వామి, బోయిని కొమురయ్య, బోయిని కుమార్, కోలా యాకయ్య, చిర్ర బిక్షపతి, సునీల్, బాధ సుధాకర్, బాధ రవి, బిక్షపతి, బోయిని అనిల్, చెన్నంగి, తదితరులు పాల్గొన్నారు.

గడ్డపోతారంలో బీఆర్ఎస్ పార్టీ విస్తృత ప్రచారం

జిన్నారం, వుదయం

గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలో నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. మంగళవారం రాత్రి బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులతో కలిసి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. గులాబీ జెండాలు పట్టి జై తెలంగాణ నినాదాలతో మున్సిపాలిటీ మార్మోగిపోయింది. ప్రచార ర్యాలీగా ఓటర్లను కలిశారు. వార్డులలో నెలకొన్న సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తామని అభ్యర్థులు ఓటర్లకు వివరిస్తూ ఓట్ల అడిగారు. బీఆర్ఎస్ ప్రచారంతో ఒక్కసారిగా మున్సిపాలిటీలో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. కార్యక్రమంలో కౌన్సిలర్ అభ్యర్థులు నాయకులు కార్యకర్తలు మహిళలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

టెట్ రద్దు కొరకై చలో ఢిల్లీ ధర్నాను విజయవంతం చేయండి

జిల్లా అధ్యక్షుడు రేగూరి సుబాకర్ రెడ్డి

జయశంకర్ భూపాలపల్లి, వుదయం:

టెట్ రద్దు కొరకై చలో ఢిల్లీ ధర్నాను విజయవంతం చేయలి అని పిఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు రేగూరి సుబాకర్ రెడ్డి పిలుపునిచ్చారు ప్రభుత్వ సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుండి మినహాయింపు ఇవ్వాలని అఖిలభారత ఉపాధ్యాయ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యం లో ఈనెల 5వ తేదీన ఢిల్లీలో ని జంతర్ మంతర్ వద్ద నిర్వహించే ధర్నా పోస్టర్ మంగళవారం భూపాలపల్లి పాఠశాల ఆవరణలో ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇస్తూ ఈ పార్లమెంటు బడ్జెట్ సమావేశంలో విద్యాహక్కు చట్టం సెక్షన్ 23 (2) ను సవరణ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చట్టం అమలు తేదీకి ముందు నియామకమైన ఉపాధ్యాయులు రెండేళ్లలో ఎగ్జామ్ పాస్ కావాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వంను రివ్యూ పిటిషన్ వేయాలని కోరారు. చట్టం లోని నిబంధనలను గూర్చి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు సరైనా రీతిలో అవగాహన కల్పించక పోవడం వల్లే ఇలాంటి తీర్పు వచ్చిందని తెలిపారు. తీర్పు వచ్చి నాలుగు నెలలు గడుస్తున్నదని దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్ విమర్శించారు. ఇప్పటికైనా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా పార్లమెంటు సభ్యులు ,కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి ఫిబ్రవరి 5 లోపల సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ అర్హత తప్పనిసరి నిబంధనను వెనక్కి తీసుకోవాలని, లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు.. ఈ పార్లమెంటు సమావేశాలలోని టెట్ తప్పనిసరి నిబంధనను ఉపసంహరించేలా విద్య హక్కు చట్టంలో సవరణలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా మండల బాధ్యులు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసనను తెలియజేశారు.

రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోని అధికారులు

టి .ఏ .జి. ఎస్ .జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం చింతకాని క్రాస్ నుండి వరకు మేడారం జాతర సందర్భంగా భక్తుల సౌకర్యార్థం వేసిన టువంటి రోడ్డుపై ప్రమాదాలు జరుగుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ అన్నారు .రాజేందర్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం అనంతరం రోడ్డు కిరువైపులా మట్టి షోల్డర్ పనులు పూర్తిగా చేయలేదు, రోడ్డు ఎత్తుగా ఉండడం, ప్రక్క భాగాలు లోతుగా గుంతలతో ఉండడం వల్ల మేడారం జాతరకు వెళుతున్న ట్రాక్టర్ ట్రాలీ కేశకపూర్ పెగడపల్లి మధ్య రోడ్ దిగి ఎక్కుతున్న క్రమంలో అదుపుతప్పి బోల్తాపడగా ఇద్దరు తల్లి కూతుర్లు అక్కడికక్కడే మరణించారు ఆ ఘటన మరువక ముందే సోమవారం రోజున మళ్లీ యమన్ పెల్లి నిమ్మగూడెం మధ్యలో ట్రాక్టర్ ట్రాలీ బోల్తాపడడం జరిగింది, ఇలా తరచుగా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు జరుగుతున్న సంబంధిత శాఖ అధికారులు పర్యవేక్షణ చేసి త్వరిత గతిన పనులు పూర్తి చేయించడంలో తీవ్రమైన నిర్లక్ష్యం కనపడుతున్నారు, ప్రజల ప్రాణాలంటే లెక్కలేదా అని మండిపడ్డారు, ప్రజల ప్రాణాలతో చాలగటమడుతున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని,ఇప్పటికైనా నిర్లక్షాన్ని వీడి వెంటనే రోడ్డుకిరువైపుల మట్టిపోయించి ప్రయాణికులకు ప్రమాదం జరగకుండా చూడాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.

డిసిసి బ్యాంక్ మేనేజర్ సత్కరించిన మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు

దమ్మపేట, వుదయం:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేటలోడి.సి.సి బ్యాంక్ మేనేజర్‌గా నియమితులైన శ్రీమతి రూపవతి ని, మాజీ వైస్ యం.పి.పి దారా మల్లిఖర్జునరావు, కోపరేట్ డైరెక్టర్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు చిన్న శెట్టి సత్యనారాయణ, (చిన్న బాబు)గోపవరపు వంశీ, దారా పాపారావు సన్మానించడం జరిగింది. వారి సేవలు మరింత విజయవంతంగా కొనసాగాలని మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేశారు.

5న ఉపాధ్యాయ సంఘాల ధర్నా పోస్టర్ ఆవిష్కరణ

ఖమ్మం వుదయం

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఏఐజెసిటిఓ ఆల్ ఇండియా జాక్ ఆధ్వర్యంలో ఈ నెల 5న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద దేశంలోని ఉపాధ్యాయ సంఘాలు చేయనున్న ధర్నా వాల్‌పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఖమ్మంలోని పిఆర్‌టియు కార్యాలయంలో ఈ పోస్టర్‌ను ఏఐఎఫ్‌టిఓ జాతీయ ఉపాధ్యక్షులు చిత్తలూరు ప్రసాద్ ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు, మాజీ అధ్యక్షులు వై వి, నాయకులు రాయల నరసింహారావు, తాళ్లూరు చంద్రశేఖర్, లింగం సతీష్, గుర్రం కేశవరావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

కోదాడ 21వ వార్డు ఏకగ్రీవం.. కౌన్సిలర్‌గా కట్టేబోయిన జ్యోతి శ్రీనివాస్ ఎన్నిక

కోదాడ, వుదయం



కోదాడ మున్సిపల్ ఎన్నికల బరిలో పురపాలక సంఘంలోని 21వ వార్డు ఏకగ్రీవమైంది. ఈ వార్డు నుంచి కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసిన కట్టేబోయిన జ్యోతి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.ఈ వార్డులో మొత్తం నలుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసే సమయానికి ముగ్గురు అభ్యర్థులు తమ నామినేషన్లను వెనక్కి తీసుకున్నారు. ఫలితంగా బరిలో జ్యోతి శ్రీనివాస్ ఒక్కరే మిగలడంతో ఆమె ఎన్నిక ఖరారైంది.ఎన్నిక అనంతరం జ్యోతి శ్రీనివాస్ మాట్లాడుతూ, తనపై వార్డు ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, వార్డు సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు ఆమెను గజమాలలతో ఘనంగా సన్మానించారు.తన విజయానికి అన్ని విధాలుగా సహకరించిన పగడాల రామచంద్రా రెడ్డి, సుందరి వెంకటేశ్వర్లు, ఈశ్వర్ రావు, కట్టేబోయిన వీరస్వామి, బీరవెల్లి ప్రతాపరెడ్డి, దేవారం శ్రీనివాసరెడ్డి, దేశబోయిన సత్యనారాయణ,గుండెల సూర్యనారాయణ,చిమ్మట శ్రీనివాస్ తో పాటు 21వ వార్డు ప్రజలందరికీ ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

బిఆర్ఎస్ అభ్యర్థి జాన్ మొహమ్మద్ ముమ్మరంగా ప్రచారం

సత్తుపల్లి, వుదయం

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మీర్జా జాన్ మొహమ్మద్ మహేందర్ భాష కారు గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి తిరిగి అభ్యర్థించారు. కార్యక్రమంలో బాలాజీ శ్రీను ఖాదర్ పున్నమ్మ మీర్జా మీరా బి గంగాధర్ తౌసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

కొంగర భాగ్యమ్మ మృతి సిపిఎం పార్టీకి తీరని లోటు

మధిర, వుదయం

మడుపల్లి గోపాల రావు డివిజన్ సిపిఎం కార్యదర్శి

అమరజీవి కొంగర కేశవరావు సతీమణి కొంగర భాగ్యమ్మ వయసు 55 సంవత్సరాలు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్నారు.మంగళ వారం చనిపోయారు వారికి ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. గత సంవత్సరం జరిగిన రైలు ప్రమాదంలో కొంగర కేశవరావు మరియు అతని కూతురు చనిపోయారు. కొంగర భాగ్యమ్మ సిపిఎం పార్టీ నుండి గ్రామ పంచాయతీలో నాలుగవ వార్డు నందు వార్డు సభ్యులుగా పనిచేశారు. వారి కుటుంబం పార్టీ పట్ల విశ్వాసంతో పార్టీ నిర్ణయాలను విదేయతో అమలు చేసినటువంటి కమ్యూనిస్టు కుటుంబం అని వారి మృతి సిపిఎం పార్టీకి తీరని లోటు అని పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు అన్నారు.వారి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు,సర్పంచ్ మందడపు లక్ష్మి మాజీ సర్పంచ్ మందడపు ఉపేంద్ర రావు,మండల నాయకులు షేక్ ఉద్దండ సాహెబ్,గౌరరాజు ధన లక్ష్మి పార్టీ సభ్యులు సానుభూతిపరులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.

కాంగ్రెస్ పార్టీ నాయకుడు బడే భూమయ్య మృతి...

కోరుట్ల, వుదయం

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన జువ్వడి కృష్ణారావు

కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలం సాతారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బడే భూమయ్య మంగళవారం అనారోగ్యంతో మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు సోమవారంరాత్రి సాతారం ధర్మారం గ్రామాల మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో చిట్టాపూర్ గ్రామానికి చెందిన బొమ్మిడి యశ్వంత్ మృతి చెందగా చిట్టాపూర్ గ్రామంలో మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు ఇట్టి పరామర్శలో జువ్వాడి కృష్ణారావు తో పాటు స్థానిక సర్పంచ్ లు చెక్కపల్లి కిషన్ గౌడ్ సంపతి శాంత ఆశలు ఎల్లాల జలపతి రెడ్డి నల్ల రాజన్న కొత్తపెల్లి రాజేందర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా భౌరంపేట్ మల్లన్న జాతర...

కుత్బుల్లాపూర్, వుదయం

ఃకుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్ భౌరంపేట్ లో ఘనంగా జరుగుతున్న మల్లన్న జాతరలో రెండవ రోజు భాగంగా బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ సంప్రదాయాలు, జాతరలు ప్రజలను ఏకతాటిపై నిలిపే శక్తిగా పని చేస్తాయని పేర్కొన్నారు. మల్లన్న స్వామి కృపతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భౌరంపేట్ పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి గారు, పోలీస్ గోవింద్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మురళి యాదవ్, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ అధ్యక్షులు పద్మారెడ్డి, ఉపాధ్యక్షులు నాచారం సురేష్ యాదవ్, చింత మల్లేష్, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

బాచుపల్లి స్మశాన వాటిక తొలగింపుపై మంత్రి శ్రీధర్ బాబు కు వినతి...

కుత్బుల్లాపూర్, వుదయం

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, బాచుపల్లి ప్రాంతంలో గత 50 సంవత్సరాలుగా కొనసాగుతున్న స్మశాన వాటికను తొలగించాలనే ప్రతిపాదనపై స్థానిక ప్రజల్లో ఆందోళన నెలకొంది. ఇటీవల ఏర్పడిన కొత్త కాలనీ నివాసులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నప్పటికీ, స్మశాన వాటికను తొలగిస్తే సుమారు 50 వేల మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని గ్రామస్థులు తెలిపారు. అదేవిధంగా ఎంపీపీ మున్సిపల్ కార్పొరేషన్ కాలంలో ఈ స్మశాన వాటిక అభివృద్ధి కోసం నిధులు కూడా కేటాయించారు. ఈ నేపథ్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుని కలిసి సమస్యపై వినతి పత్రం సమర్పించారు. స్మశాన వాటిక అనేక సంవత్సరాలుగా ప్రజలకు ఉపయోగపడుతున్నాదని ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని దానిని కొనసాగించేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.దీనిపై స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు సంబంధిత అధికారులతో సమగ్రంగా పరిశీలించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, స్థానిక గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా కొడంగల్ పట్టణంలో ఫ్లాగ్ మార్చ్

వికారాబాద్ వుదయం

జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఆదేశాల మేరకు మున్సిపల్ ఎన్నికల నిర్వహణను దృష్టిలో ఉంచుకొని కొడంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ ఫ్లాగ్ మార్చ్ ద్వారా ఎన్నికల సమయంలో శాంతిభద్రతలను కట్టుదిట్టంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పూర్తిగా సిద్ధంగా ఉందని ప్రజలకు భరోసా కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా జరిగేలా అన్ని భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘించినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా పోలీస్ శాఖకు సహకరించాలని, ఏదైనా అనుమానాస్పద ఘటనలు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.అదేవిధంగా, ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని, శాంతియుత వాతావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంలో కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి, కొడంగల్ ఎస్.ఐ సత్యనారాయణ, కొడంగల్ సర్కిల్ పోలీస్ సిబ్బంది, ఏఆర్ పోలీస్ సిబ్బంది తదితరులు.

కోదాడ 11వ వార్డు ఏకగ్రీవం.. కౌన్సిలర్‌గా దేవరపల్లి మల్లేశ్వరి ఎన్నిక

కోదాడ టౌన్, వుదయం

కోదాడ: మున్సిపల్ ఎన్నికల బరిలో కోదాడ పురపాలక సంఘంలోని 11వ వార్డు ఏకగ్రీవమైంది. ఈ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన దేవరపల్లి మల్లేశ్వరి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు అధికారికంగా ప్రకటించారు.
11వ వార్డులో నామినేషన్లు దాఖలు చేసిన ఇతర అభ్యర్థులందరూ నామినేషన్ల ఉపసంహరణ గడువులో తమ అభ్యర్థిత్వాలను వెనక్కి తీసుకోవడంతో, దేవరపల్లి మల్లేశ్వరి ఎన్నిక సుగమమైంది. ఎన్నిక అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమె నివాసానికి చేరుకుని గజమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దేవరపల్లి మల్లేశ్వరి మాట్లాడుతూ, వార్డు ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని ఎప్పటికీ వమ్ము చేయకుండా, 11వ వార్డు అభివృద్ధిని అగ్రస్థానంలో నిలిపేందుకు అంకితభావంతో పని చేస్తానని హామీ ఇచ్చారు.

గురుకుల ఆశ్రమ పాఠశాలను సందర్శించిన బూర్గంపాడు సర్పంచ్

బూర్గంపహాడ్ గ్రామపరిధిలోని సదురుబాలికల గురుకుల ఆశ్రమ పాఠశాలను సందర్శించి భోజనం, వసతి సదుపాయాలు, తదితర విద్యార్థినుల సమస్యలను అడిగి తెలుసుకుంటూ ఆశ్రమ పాఠశాల చుట్టూ ఎటువంటి చెత్త లేకుండా వంటశాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అనం తరం విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన బూర్గంపహాడ్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మందా నాగరాజు ఉప సర్పంచ్ గుండె వెంకన్న భద్రాది కొత్తగూడెం జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్ కుమార్మరియు స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నగరాల్లో వ్యాధులపై నిఘా మరింత బలోపేతం

ఎంఎస్‌యూ సిబ్బందికి మూడు రోజుల సంయుక్త శిక్షణ ప్రారంభం

హైదరాబాద్, వుదయం:

నగర ప్రాంతాల్లో ప్రజారోగ్య భద్రతను మరింత పటిష్టం చేయడానికి జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో మెట్రోపాలిటన్ సర్వెలెన్స్ యూనిట్ (ఎంఎస్‌యూ) సిబ్బందికి మూడు రోజుల సంయుక్త ఇండక్షన్ శిక్షణ కార్యక్రమం మంగళవారం జూబ్లీహిల్స్‌లోని డా. ఎంసీఆర్ హెచ్ఆర్‌డీ ఇన్‌స్టిట్యూట్‌లో ప్రారంభమైంది. హైదరాబాద్‌తో పాటు బెంగళూరు, థానే నగరాలకు చెందిన ఎంఎస్‌యూ సిబ్బంది ఈ శిక్షణలో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమం ఈ నెల 5వ తేదీ వరకు కొనసాగనుంది.ఈ కార్యక్రమానికి హాజరైన జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ మాట్లాడుతూ నగరాల్లో వ్యాధుల నివారణ, నియంత్రణలో ఎంఎస్‌యూ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. వ్యాధుల వ్యాప్తిపై సత్వర సమాచారం సేకరణ, ధృవీకరణతో పాటు తక్షణ చర్యలు చేపట్టడం వారి ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.నీటి ద్వారా వ్యాపించే ఆక్యుట్ డయేరియా, కలరా, వైరల్ హెపటైటిస్ వంటి వ్యాధులు, దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, చికున్‌గున్యా, మలేరియా వంటి వ్యాధుల పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ సూచించారు.ఫుడ్ పాయిజనింగ్, జూనోటిక్ వ్యాధుల నియంత్రణలో 'వన్ హెల్త్' విధానాన్ని అనుసరించాల్సిన అవసరం ఉందన్నారు. మురికివాడలు, అధిక జనసాంద్రత ప్రాంతాలు, వలస కార్మికులు నివసించే ప్రాంతాల్లో వ్యాధుల వ్యాప్తి ఎక్కువగా ఉంటుందని, అక్కడ ప్రత్యేక చర్యలు చేపట్టాలని కమిషనర్ సిబ్బందికి సూచించారు.ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ (పీఎం-ఏబీహెచ్ఐఎం) కింద ఏర్పాటు చేసిన ఎంఎస్‌యూ హైదరాబాద్ నగర వ్యాధుల పర్యవేక్షణకు కేంద్రంగా పనిచేస్తోందని తెలిపారు. 17 పోస్టులకు గాను ఇప్పటికే 14 మందిని నియమించగా, మిగిలిన ఖాళీలను త్వరలో భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. కొత్తగా నియమితులైన సిబ్బందికి శాఖాపరమైన శిక్షణ కొనసాగుతోందన్నారు.నారాయణగూడలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ (ఐపీఎం)లో ప్రయోగశాల సేవలు అందుబాటులో ఉన్నాయని, బయోసేఫ్టీ లెవల్-2 పరికరాల కొనుగోలు ద్వారా మరింత బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. హరిహర కళాభవన్‌లో ఏర్పాటు చేస్తున్న కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా వ్యాధుల పర్యవేక్షణ, స్పందన చర్యలు వేగవంతం అవుతాయని వివరించారు.హైదరాబాద్‌లో డెంగ్యూ కేసుల పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా రూపొందించిన వెక్టర్ బోర్న్ డిసీజ్ యాప్ ద్వారా రియల్‌టైమ్‌లో కేసుల గుర్తింపు, జీఐఎస్ మ్యాపింగ్, ఫీల్డ్ స్థాయిలో చర్యలు సమర్థంగా అమలవుతున్నాయని తెలిపారు.మూడు రోజుల శిక్షణలో భాగంగా ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాట్‌ఫామ్ (ఐహెచ్ఐపీ)పై ప్రత్యక్ష శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఎపిడెమియాలజీ పరిశోధనలు, వ్యాధి ప్రబలత కేస్ స్టడీస్, డేటా భద్రత, రిస్క్ కమ్యూనికేషన్, కమ్యూనిటీ అవగాహన, ప్రజారోగ్య చట్టపరమైన అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.ప్రజారోగ్య పరిరక్షణ ఒకే శాఖ బాధ్యత కాకుండా ఆరోగ్యం, తాగునీరు, పారిశుద్ధ్యం, పశుసంవర్ధక, పర్యావరణ శాఖల సమిష్టి కృషితో సాధ్యమవుతుందని కమిషనర్ తెలిపారు. ఈ శిక్షణ ద్వారా పరస్పర సమన్వయం పెంపొందించుకోవాలని సూచించారు.తెలంగాణా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు , ప్రధాన శాఖల ఉన్నత అధికారులు, సీనియర్ అధికారులు పాల్గొని, పట్టణ ప్రజల ఆరోగ్య రక్షణలో బలమైన పర్యవేక్షణ , తక్షణ వైద్య సేవలు అందించుటలో నిర్వహించవలసిన వ్యవస్థల ప్రాముఖ్యత గురించి తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్‌లు హేమంత కేశవ్ పాటిల్, రఘు ప్రసాద్, జోనల్కమిషనర్ ప్రియాంక అల,జాయింట్ డైరెక్టర్ డా. శుభాంగి కుల్కర్ణి, డా. ప్రదీప్ అవాటే (ఎంఎస్‌యూ), రీజినల్ డైరెక్టర్ డాక్టర్ అనురాధ, చీఫ్ మెడికల్ ఆఫీసర్ (హెల్త్) డా. పద్మజ,చీఫ్ వెటర్నరీ అధికారి డాక్టర్ వకీల్ , Amoh లు పాల్గొన్నారు.

ఏషియన్ పెయింట్స్ వేర్ ది హార్ట్ ఇజ్' సీజన్ 9తో ప్రేక్షకుల ముందుకు..

– ఐదుగురు ప్రముఖుల ప్రత్యేక గృహ యాత్రలు

– 'వేర్ ది హార్ట్ ఇజ్ లుక్‌బుక్' పరిచయం

హైదరాబాద్, వుదయం:



భారతదేశంలో ప్రముఖ పెయింట్స్, డెకార్ సంస్థ ఏషియన్ పెయింట్స్ ఎంతో ఆదరణ పొందిన హోమ్ డెకార్, కథనాల 'ఏషియన్ పెయింట్స్ వేర్ ది హార్ట్ ఇజ్' 9వ సీజన్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సీజన్‌లో ప్రముఖ వ్యక్తులైన సోనాక్షి సిన్హా – జాహీర్ ఇక్బాల్, గౌతమ్ గంభీర్, కీర్తి సురేష్ – ఆంటోనీ తట్టిల్, అర్చనా పురాణ్ సింగ్ – పర్మీత్ సేథి, అమన్ – ప్రియ గుప్తా ఇళ్లను ప్రేక్షకులకు పరిచయం చేస్తుంది. కీర్తి సురేష్ – ఆంటోనీ తట్టిల్ కోచి అపార్ట్‌మెంట్ ఆమెకు రంగులు, భావోద్వేగాలపై ఉన్న సహజమైన అనుబంధాన్ని ప్రతిబింబిస్తుంది. సోనాక్షి సిన్హా – జాహీర్ ఇక్బాల్ తమ పెంథౌస్ 'సాదా' ద్వారాలు తెరిచి నిశ్శబ్దమైన జ్ఞాపకాల మూలలను పంచుకుంటారు. ఫినియోగదారులు తమ ఇళ్ల కోసం రంగులు, డెకార్ ఆలోచనలను సులభంగా అర్థం చేసుకునేలా 'ఏషియన్ పెయింట్స్ వేర్ ది హార్ట్ ఇజ్ లుక్‌బుక్' ను కూడా ఈ సీజన్‌లో పరిచయం చేసింది. సహజ కాంతితో నిండిన గౌతమ్ ఇల్లు ఎంతో ప్రశాంతంగా ఉంటుంది. అది నిశ్శబ్దం, క్రమశిక్షణ, ప్రశాంత క్షణాల కోసం రూపుదిద్దుకున్న స్థలం. అక్కడ ప్రత్యేకంగా రూపొందించిన క్రికెట్ స్మృతిచిహ్నాలు, సాధన కోసం కాకుండా వారసత్వానికి అంకితమైన గౌరవ సూచకంగా ఉంటుంది. అమన్, ప్రియల గురుగ్రామ్ ఇల్లు సౌలభ్యం, సృజనాత్మకత, కుటుంబంతో గడిపే సమయాన్ని దృష్టిలో పెట్టుకుని రూపొందించబడింది. ఈ సీజన్‌లో మరో ముఖ్యమైన కొత్త అంశం 'ఏషియన్ పెయింట్స్ వేర్ ది హార్ట్ ఇజ్ లుక్‌బుక్'. ఇది షోలో కనిపించే ఇళ్లలో ఉపయోగించిన రంగులు, ఫినిష్‌లు, టెక్స్చర్‌లు, భావోద్వేగ కథనాలను వివరిస్తూ రూపొందించిన ప్రత్యేక డిజైన్తో కూడిన మార్గదర్శిని. ఈ లుక్‌బుక్ ద్వారా ప్రేక్షకులు ఆ ఇళ్ల సౌందర్యాన్ని మరింత లోతుగా అర్థం చేసుకోవచ్చు. తమ ఇళ్ళలో కూడా అన్వయించుకోవచ్చు.

ఈ సందర్భంగా ఏషియన్ పెయింట్స్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ అమిత్ సింగిల్ మాట్లాడుతూ 'ఏషియన్ పెయింట్స్ వేర్ ది హార్ట్ ఇజ్' తొమ్మిదవ సీజన్‌తో దశాబ్దాలుగా నిబద్ధతతో కొనసాగిస్తున్న